# మమ్మల్ని ఎవరూ ప్రేమించరు!

- క్వీర్ నిలయం ఫౌండర్ జయంత్ అక జోజో
- విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి కాన్ఫరెన్స్

వివిధ రకాల హార్మోన్ల అసమతుల్యతతో ఎల్‌జీబీటీక్యూఐఏ ( లెస్బియన్, గే, బైసెక్సుయల్, ట్రాన్స్‌జెండర్, ఇంటర్‌సెక్స్, క్వీర్/ క్వశ్చనింగ్, అసెక్సుయల్)లుగా మారిన మమ్మల్ని ఎవరూ ప్రేమించరని క్వీర్ నిలయం ఫౌండర్ జయంత్ అక జోజో అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ‘‘ రికగ్నిషన్ ఆఫ్ ఎల్‌జీబీటీక్యూఐఏ : ఏ వే ఫార్వార్డ్ ఇన్ 21 సెంచరీ’’అనే అంశంపై రెండో జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్వీర్ నిలయం ఫౌండర్ జయంత్ అక జోజో మాట్లాడుతూ జీవితంలో మీకు నచ్చినట్టు ఉండటంతో పాటు మీకు నచ్చిన పనులను మాత్రమే చేయండని విద్యార్థులకు సూచించారు. మీకు నచ్చిన పనిని ఆపే హక్కు ఎవరికీ లేదన్నారు. ఇతరుల కోసం బతకడం మొదలుపెడితే.... నీకంటూ సొంత జీవితం అనేది లేకుండా పోతుందన్నారు. తాను 7-12 ఏళ్ల వయస్సు మధ్య కాలంలో ఎన్నో సార్లు లైంగిక వేధింపులను ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. మీ జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యలను, మార్పులను ఎదొర్కనడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన క్వీర్ నిలయం వాలంటీర్, ట్రాన్స్ ఉమెన్ మధుశాలిని మాట్లాడుతూ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లలో ప్రయాణిస్తున్నప్పుడు మా పక్కన కూర్చోవడానికి సాధారణ ప్రజానికం ఎవరూ ఇష్టపడరని బాధపడింది. హార్మోన్ల అసమతుల్యతతో ఉన్న మమ్మల్ని సాధారణ ప్రజలలాగానే గుర్తించండని అభ్యర్థించారు. అబ్బాయిగా పుట్టిన నేను అమ్మాయిగా మారే క్రమంలో ఎన్నో కష్ట,నష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చిందని విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం దేశ నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు వారి రీసెర్చ్ పేపర్లను ప్రజెంట్ చేవారు. కార్యక్రమంలో క్వీర్ నిలయం వాలంటీర్, అసెక్సుయల్ అండ్ ట్రాన్స్ ఫెమినైన్ ఇండివిడ్యుయల్ హారిక లిల్లీ, క్వీర్ నిలయం వాలంటీర్, లెస్బియన్ ఉమెన్

పాట్రీసియా, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, లా డిపార్ట్‌మెంట్ డైరక్టర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.